క్లుప్తంగా

20న తై బజారుకు వేలం

హాలియా : 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను ఈనెల 20న హాలియా తై బజారుకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మున్సిపల్ కార్యాలయంలో రూ.30వేలు డిపాజిట్ చెల్లించి తై బజారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈనెల 20న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వీఓఏలపై ఒత్తిడి తేవడం తగదు

పెద్దవూర : అంగన్‌వాడీల విధులను తమతో చేయించాలని పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం తమపై ఒత్తిడి తేవడం తగదని వీఓఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల దుర్గయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల ఏపీఎంకు వీఓఏలు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తోటి ఉద్యోగుల హక్కులను కాపాడుతామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరిని విడనాడి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాయిని లక్ష్మీ, కోశాధికారి పాతనబోయిన పద్మ, పద్మ, సత్యనారాయణ, రాజేందర్, పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

మిర్యాలగూడ అర్బన్ : నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 21 ద్విచక్ర వాహనాలను గురువారం పట్టణ ట్రాఫిక్ పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్‌ఐ మోహన్‌బాబు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో నంబర్ ప్లేట్‌లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేశామని సరైన పత్రాలు లేకుండా నడిపే వాహనాదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా శబ్ద, వాయు కాలుష్యం చేసే వాహనాలను కూడా సీజ్ చేస్తామని నంబర్ ప్లేట్‌లేని అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి వారు తారస పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుమన్, రాజు, హోంగార్డు కిరణ్ తదితరులున్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

మిర్యాలగూడ : ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని శాంతినగర్‌లోని లోతట్టు నివాసాలు వరద ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి రూ.5వేల చొప్పున 8 కుటుంబాలకు రూ.40వేల అందజేశారు. వాటిని స్థానిక కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న గురువారం బాధిత కుటుంబాలకు అందజేశారు. శాంతినగర్‌లోని ప్రజలు వర్షాలు పడినప్పుడల్లా వరద నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం వెంకన్న ఆరోపించారు. మున్సిపల్ అధికారులు స్పందించి శాంతినగర్ కాలనీవాసుల ఇక్కట్లను తొలగించాలని కోరారు.

పశుపోషణతో అధిక లాభాలు

పెద్దవూర : పశుపోషణతో పాడి రైతులు అధిక లాభాలను పొందవచ్చని హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దవూర మండల వైస్ ఎంపీపీ గోనె వివేకారావు సొంత డబ్బులు రూ.15వేలతో పశువులకు టీకాలు వేసేందుకు ఏర్పాటు చేసిన ట్రేవీస్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారులు చంద్రబాబు, సాయి కార్తిక్, సర్పంచ్ నరాల కొండయ్య, అనుముల క్లస్టర్ సూపర్‌వైజర్ బాలరాజు యాదవ్, గోపాలమిత్రలు శ్రీనాథ్, గాలి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. మిర్యాలగూడ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించే అండర్ –14, 17 విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లోని విజేతలకు గురువారం ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందాల శ్రీనివాస్‌చారి, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణకాంత్, వెంకటరత్నం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

వేములపల్లి : గర్భిణులు, బాలింతలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడవచ్చని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సునీత, రజని అన్నారు. గురువారం పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. పాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని గర్భిణులు తీసుకున్నట్లయితే పండంటి బిడ్డకు జన్మనివ్వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రోజా, శోభా, రజిత, శశికళ, పద్మ పాల్గొన్నారు.

ఎమ్మార్సీ ప్రారంభమెప్పుడో!

- పూర్తికాని భవన నిర్మాణ పనులు
- మూడేళ్ల కిందట భవన నిర్మాణానికి శంకుస్థాన
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మాణ పనుల్లో జాప్యం


నూతన ఎంఆర్‌సీ భవనం

కొండమల్లేపల్లి : దేవరకొండ మండలం నుంచి కొండమల్లేపల్లిని వేరు 2016లో నూతన మండలంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయితే విద్యాశాఖకు సంబంధించిన మండల వనరుల కేంద్రాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక గదిలో ఏర్పాటు చేశారు. నాలుగేళ్ల తర్వాతా 2020 సెప్టెంబర్ స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ రూ.30.31లక్షలతో సర్వశిక్ష అభియాన్ నిధుల కింద నూతన మండల వనరులు కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే భవన నిర్మాణ పనులు చేపట్టి మూడేళ్లు కావొస్తున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. 90శాతం పనులు పూర్తయయని స్థానికం ఎంఈఓ పేర్కొంటున్నారు. అయితే మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. అంతేగాక ప్రైవేట్ పరంగా నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న లేక విద్యాశాఖకు సంబంధించిన వివిధ రకాల కార్యకలాపాలను కొనసాగించడానికి ఒక ప్రత్యేక భవనం అవసరం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతన మండల వనరుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. కానీ ఇప్పటి వరకు ఆ భవనం మూడు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా గుత్తేదారు నిర్లక్ష్యం చూపుతున్నట్లుగా కనిపిస్తుంది. నాలుగు నెలల కిందట ఈ నూతన భవనంలో సుమారు రూ.50వేల నుంచి 80వేల విలువైన విద్యుత్ సామగ్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు పంచాయతీరాజ్ ఏఈ తెలిపారు. ఈ విషయం బయటికి రాకుండా లోలోపలనే గుట్టుగా ఉంచారు. మండల విద్యా అధికారికి ప్రత్యేక భవనం లేకపోవడం వల్ల స్థానికంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలపై నిఘా ఉంచలేకపోతున్నారు. అంతేగాకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రెండో శనివారం అయినప్పటికీ పాఠశాలల తెరిచి తరగతులు నిర్వహించడం అనేది స్థానిక మండల విద్యాధికారి అజమాయిషి లేకపోవడం కారణమని చెప్పొచ్చు. ప్రత్యేక మండల వనరుల కేంద్రం లేకపోవడం కూడా దీనికి నిదర్శనంగా కనిపిస్తుంది. కావున త్వరితగతిన ఈ నూతన మండల వనరుల కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

90 శాతం పనులు పూర్తి



కొండమల్లేపల్లి మండలంగా ఏర్పడిన తర్వాత ఇక్కడ నేను ఇన్‌చార్జ్ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టాను. అయితే మండల వనరుల కేంద్ర భవనం ఎంతైనా అవసరం ఉంది. అయితే ప్రస్తుతం ఆ భవన నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యింది. మూడేళ్ల నుంచి గుత్తేదారు భవన నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. త్వరలోనే పూర్తి చేసి విద్యాశాఖ అందజేస్తామని తెలిపారు. ఆ తదుపరి భవనం అందుబాటులోకి రాగానే పూర్తి స్థాయి వ్యవస్థ కొనసాగుతుంది.

– మాతృనాయక్, ఎంఈఓ, కొండమల్లేపల్లి మండలం

త్వరలో విద్యాశాఖకు అప్పగిస్తాం

త్వరలోనే పూర్తి చేసి విద్యాశాఖకు అప్పగిస్తాం. నాలుగు నెలల క్రితం భవనానికి డోర్లు, కిటికీలు, విద్యుత్ వైర్లు లైటింగ్ సామగ్రి అమర్చాం. అయితే కొంత మంది ఆగంతకులు సుమారు రూ.50వేల నుంచి రూ.80వేల విలువైన ఈ పరికరాలను దొంగలించారు. దాని వల్ల ఈ భవనం పూర్తి చేయడానికి మరికొంత సమయం పట్టింది. త్వరలోనే పూర్తి చేసి విద్యాశాఖకు అప్పగిస్తాం

– లష్కర్, పంచాయతీరాజ్ ఏఈ

కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్


బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : కేసీఆర్ నాయత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గుర్రంపోడు మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ముస్లిం, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం తిరుమలగిరి(సాగర్) మండలంలోని తుట్‌పేట గ్రామానికి చెందిన ఆంగోతు లచ్చుకి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32వేల చెక్కు అందజేశారు. ఈకార్యక్రమంలో గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, మార్కెట్ డైరెక్టర్ పొదిల శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ సలీం, నాయకులు మాతంగి కాశయ్య, ఇటికల శివ, రసూల్, జహీర్ రహీం తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం కొండంత భరోసా కల్పిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 60మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘతన సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతాజనార్ధన్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, జహంగీర్, వెంకటయ్య, ఇన్‌చార్జ్ తహసీల్దార్ చంద్రశేఖర్, తదితరులున్నారు.

రోడ్డు వెడల్పునకు మార్కింగ్


మార్కింగ్ చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ : కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారి–167 విస్తరణలో భాగంగా పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసు నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు రోడ్డు వెడల్పు చేసేందుకుగాను గురువారం భవనాలు, దుకాణాలు తొలగించేందుకు జాయతీ రహదారి అధికారులు మార్కింగ్ చేశారు. ప్రస్తుతం పోస్టాఫీసు నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు సుమారు 2 కిలోమీటర్ల మేరా ఉన్న రోడ్డు ప్రస్తుతం 50 అడుగుల వెడల్పు ఉందని ఇరువైపులా మరో 40అడుగుల చొప్పున భూసేకరణకు సిబ్బందితో కొలతలు తీసుకొని మార్కెట్ విలువ రూ.25వేలు గజం ఉండగా రెండింతలు ఇవ్వాలని నిర్ణయించినట్లు అధికారుల ద్వారా తెలిసింది. పట్టణంలో గతంలో ఇదే మార్గాన్ని వెడల్పు చేసినప్పుడు పరిహారంగా రంగన్న కాలనీలో ఇళ్లను నిర్మించి ఇచ్చారు. రోడ్డు వెడల్పులో భాగంగా కొంతమంది హైకోర్టులో స్టే పొందారు. రోడ్డు వెడల్పునకు నిరుపేదల గృహాలు, దుకాణాలే దొరికాయా అని బాధితుల వాపోతున్నారు. గజం స్థలం రూ.లక్ష కంటే ఎక్కువగా ఉండగా అధికారులు తక్కువ చూపిస్తున్నారని ఆరోపించారు. పరిహారం తక్కువగా ఉందని హైకోర్టుకు వెళ్తామని కొందరు పేర్కొనగా కోర్టులో స్టే ఉండగా ఎలా మార్కింగ్ వేస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

అంగన్‌వాడీ సెంటర్లపై దాడులు ఆపాలి


మిర్యాలగూడ టౌన్ : అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు


హాలియా : ఐసీడీఎస్ కార్యాలయం గేటుకి తాళం వేసి ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

చింతపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలపై దాడులకు పాల్పడుతున్న అధికారులు తక్షణమే ఈ దాడులను ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా చింతపల్లి ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడించారు. నాలుగు రోజులుగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న చర్చలు జరపకుండా ఐసీడీఎస్ కమిషనర్, ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఒత్తిడి తెస్తూ, ఇటు అంగన్‌వాడీ కేంద్రాలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సుమతమ్మ, శాంతాకుమారి, రమాదేవి, సరిత, అంజలి, యాదమ్మ, వెంకటమ్మ, పద్మ, విజయ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ సిబ్బంది తమ పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే అధికారులు తాళాలు పగలగొట్టి కేంద్రాలను తెరిపించడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణంలోని అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయాన్ని సిబ్బంది ముట్టడించారు. ముట్టడి కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వన్ టౌన్ ఎస్ శివతేజ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామమ్మూర్తి, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జేఏసీ నేతలు బొందు పార్వతి, రాణిలు మాట్లాడారు. సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, సామాజిక వేత్త బత్తుల లక్ష్మారెడ్డి మాధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, నాగమణి, ప్రమీల, జూలకంటి మల్లేశ్వరీ, స్వరాజ్యం, సుజాత, వెంకటమ్మ, కృష్ణకుమారీ, లక్ష్మి, ఉన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి

హాలియా : అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూటీ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మణెమ్మ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక ఐసీడీఎస్ అనుముల కార్యాలయాలన్ని ముట్టడించారు. గేటుకు తాళం వేసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న 300 మంది అంగన్‌వాడీ ఉద్యోగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు ధనమ్మ, నాయకులు వెంకన్న, నాయకులు సుగుణమ్మ, యాదమ్మ, అచ్చమ్మ, శారద ఉన్నారు.

కొండమల్లేపల్లి : న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెను అణచివేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. రాష్ట్ర వ్యాప్త అంగన్‌వాడీల సమ్మె గురువారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. ఈ సమ్మెకు ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు ఉట్కూరి వేమన్ రెడ్డి, ఎంపీటీసీ రమావత్ జగన్‌నాయక్, సర్పంచ్‌లు రవినాయక్, రాకేశ్‌నాయక్, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, ఎండీ.ఖదీర్, నాగేంద్ర, రమావత్ సేవానాయక్, శంకర్, రమేశ్, వెంకట్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరవకుండా అడ్డుకున్న ఎంపీటీసీ

డిండి : అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేస్తుండటంతో మూసి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తాళం పగులగొట్టి తెరిచేందుకు గ్రామకార్యదర్శి సతీశ్‌చంద్రతో కలిసి వచ్చిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డిని స్థానిక ఎంపీటీ ఏటి.రాధిక కృష్ణ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చి వారిని సమ్మె నుంచి విరమింప చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సాయుధ పోరాటం.. చరిత్రలో చెరగని ముద్ర


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం

మిర్యాలగూడ అర్బన్ : 'భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో చెరగని ముద్ర అని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాయుధ పోరాటాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు ఎండీ సయ్యద్, గోగుల యాదగిరి, లింగానాయక్, కనకయ్య, దుర్గమ్మ, పద్మ, కోటయ్య, చంద్రమౌళి, వెంకటమ్మ, రాములు, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం


దేవరకొండ : రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్, కర్నాటి సురేశ్‌లు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ గురువారం బీజేపీ నాయకులు దేవరకొండ బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల అంజయ్య, కల్యాణ్‌నాయక్, ఏటి కృష్ణ, గాజుల మురళి, వస్కుల సుధాకర్, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, నారోజు పద్మ, గంజి హరి, బిచ్యానాయక్, చండీశ్వర్ ఉన్నారు.

గుర్రంపోడు : బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి తల్లోజు సాల్వాచారి, సీనియర్ నాయకులు కొమ్ము హరి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటాచారి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పామనగుండ్ల లాలయ్య గౌడ్, నాగరాజు, మంటిపల్లి శేఖర్, అజయ్‌కుమార్, శివాజీ, భరత్‌యాదవ్, శ్రీనివాసాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్ ఖండిస్తూ గురువారం ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జ్ నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శి రామలింగం, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఉన్నం ఉషాకిరణ్, సోమయ్య, ఇరుగుల శ్రీకాంత్‌రెడ్డి, కొండల్, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నిడమనూరు : మండలంలోని గుంటిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కంచర్ల సీతారాంరెడ్డి, సునీతల నాయకత్వంలో కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బాణాల ప్రభాకర్‌రెడ్డి, చిలువేరు చెన్నకృష్ణ, చిమట మహేష్, వెంకటయ్య, సుదాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మట్టయ్య, నరేస్, నాగరాజు, శివ, పోలె రాములు, శ్రీను, సైదులు, మధు, యాదయ్యలున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుసత్యం, యడవెల్లి వల్లభరెడ్డి, నర్సింగ్ విజయ్, చేకూరి వంశీ, మొల్కా సుగుణ, రూపని కృష్ణయ్య, యాకుబ్, మెరుగు శ్రీనివాస్ ఉన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి


మిర్యాలగూడ అర్బన్ : సాయుధ పోరాట వారోత్సవాల్లో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గూడూరులో సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చరిత్రను వక్రీకరించి దానికి మతోన్మాదాన్ని అంటగట్టి దేశ ద్రోహులను దేశ భక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్, సీతారాములు, మంగారెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, గోపి, లింగయ్య ఉన్నారు.

సాయుధ పోరాటం కమ్యూనిస్టుల వారసత్వం

వేములపల్లి : నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టుల వారసత్వమని రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని పార్టీలు స్వార్థం కోసం రాజకీయంగా వాడుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షం, వెంకన్న, ప్రణీత్‌రెడ్డి, సైదులు, సాయిరెడ్డి, శంకర్, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం తప్పదు


హాలియాలో : దీక్షలో పాల్గొన్న నాయకులు

హాలియా : ఈనెల 18 నుంచి నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ మధు, శ్రీనివాస్, చరణ్, వెంకటయ్య, కొండలు, హరి, యాదయ్య, ఉపేందర్, నారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

దేవరకొండ : ఈనెల 18నుంచి 22వరకు నిర్వహించే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు అన్నారు. గురువారం దేవరకొండలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షను మహాజన సోషలిష్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జునతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. దీక్షకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, జనసేన నాయకులు చందునాయక్‌లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుపాక గోపాల్, అంకూరి నాగరాజు, మారేపల్లి యాదగిరి, సందే ఏసు, సాయి, శ్రీనివాస్, పరశురాం, నాగయ్య, హరికృష్ణ, నగేష్ పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

దేవరకొండ : మండల పరిధిలోని మోడల్‌స్కూల్‌లో గురువారం జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు హిందీ భాషా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హకీల్, లాలు, చందు, ఖాలేక్, రాజేందర్, శిరీష, తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉప్పవాగు వద్ద ఉన్న మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో జాతీయ హిందీ దివస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఎస్.సరిత హిందీ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాధిక్‌అలీ, శ్రీనివాస్, కిరణ్, శ్రావణ్‌కుమార్, శంకర్, హేమ, లక్ష్మమ్మ, తపస్సు, జమాల్‌బాబా తదితరులు పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎంపీపీని దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : హుజూర్‌నగర్ ఎంపీపీని దూషించిన అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీ, ఎంపీటీసీలపై చర్యలు తీసుకోవాలని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య అన్నారు. హుజూర్‌నగర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గూడెపు శ్రీనును ధికార పార్టీకి చెందిన నాయకులు అవమానించడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పట్టణ రవి, సుధాకర్, వెంకటేశ్వరలు, నాగేశ్వర్, నారాయణ, లక్ష్మినారాయణ, భోగరాజు ఉన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి


మిర్యాలగూడ : మాట్లాడుతున్న ఆర్డీఓ

మిర్యాలగూడ : పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరిలు కోరారు. గురువారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి 10గంటలలోపు మైక్‌లను బంద్ చేయాలన్నారు. మండ పాల వద్ద పోలీసు, విద్యుత్, మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, జావిద్, పురుషోత్తంరెడ్డి, పాల్గొన్నారు.

ఆర్డీఓ, డీఎస్పీలకు వినతి

మిర్యాలగూడ అర్బన్ : వినాయక చవితి ఉత్సవాల్లో మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరుతూ గురువారం హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరికి వినతిపత్రం అందజేశారు. మండపాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని, వేములపల్లి కాల్వలో నీళ్ల లేనందున నిమజ్జనం రోజు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కమిటీ సభ్యుల్లు అభి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు పోలీస్ అనుమతి తప్పనిసరిగ్గా తీసుకోవాలని ఎస్ఐ సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ అనుమతి లేకుండా మండపాలను ఏర్పాటు చేసి, డీజేలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.